# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.06/2026

తేది. 26-05-2026

డియర్ కామ్రేడ్స్.

3వ వేజ్ రివిజన్‌పై గతంలో తెలియజేసినట్లుగా అభివృద్ధి లేదు. కానీ డాట్‌లో దీనిపై వ్యతిరేకత కూడా లేదు. కావున కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ముఖ్యంగా తీసుకోవలసి ఉంటుంది. ఇది సాధించుటకు **తేది. 12-06-2026న జరపదలచిన ఛలో డి.ఒ.టి. కార్యక్రమం వాయిదా పడింది. ఈ కార్యక్రమాన్ని పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడు చేపట్టాలని ఎ.యు.ఎ.బి. నిర్ణయించింది.** కార్యక్రమ వివరాలు తరువాత తెలియజేయగలము.

2) ట్రాన్స్‌ఫర్ పాలసీ మరియు ప్రమోషన్ పాలసీపై ఎలాంటి అభివృద్ధి లేదు. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఇది పరిష్కరించుట తమ పని కాదనే ఉద్దేశంతో ఉన్నట్టుగా కనబడుతున్నది. సంబంధిత అధికారులతో ఎన్ని మార్లు చర్చించినా ఫలితం రాలేదు. వి.ఆర్.ఎస్.పై బి.ఎస్.ఎన్.ఎల్. మరియు డి.ఒ.టి.లో ఎలాంటి అలజడి లేదు. కానీ మన మిత్రులు కొందరు వాట్సాప్‌లో ఇష్టారాజ్యంగా వ్రాస్తున్నారు. ఇది మంచి పరిణామం కాదు. ఒక వేళ మేనేజ్‌మెంట్ యూనియన్లకు తెలియజేసినచో వాస్తవాలు తెలియజేయగలము. అంత వరకు అనవసరమైన ఆందోళనలు చెందవద్దని విజ్ఞప్తి.

3) ఎట్టకేలకు ఐ.డి.ఎ. పై ఆర్డర్లు విడుదలైనవి. ఇది సాధించుటకు వర్కింగ్ యూనియన్లు మరియు పెన్షనర్ అసోసియేషన్లు పోరాటాలు చేశారు. వారికి విప్లవాభివందనములు తెలియజేస్తున్నాను.

4) బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ట్రాన్స్‌ఫర్ పాలసీపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. కానీ మన రాష్ట్రంలో కొందరు అధికారులు కక్షసాధింపు చర్యలకు ఒడిగడుతున్నారు. మరియు పిక్ & ఛ్యూస్ బెసిస్‌లో ఆర్డర్లు ఇస్తున్నారు. పై అధికారులతో చర్చించిన తరువాత వారు తీసుకున్న నిర్ణయాలు మార్చాలని చెప్పినా కొందరు అధికారులు మొండిగా ప్రవర్తిస్తున్నారు. అందులో ముఖ్యంగా సంగారెడ్డి అధికారులు. ఇక కొందరు అధికారులు తమ పరిధిలో వున్న అప్లికేషన్లను పై ఆఫీసుకు పంపించకుండా తమ ఇష్టం వచ్చిన వారివి మాత్రం పంపిస్తూ, పక్షపాత దోరణి వహిస్తున్నారు. ఇది మంచి పరిణామం కాదు. అందు కొరకు తేది. 23-05-2026న జరిగిన అత్యవసర కార్యవర్గ సమావేశంలో ఈ విషయంపై కూలంకషంగా చర్చించనైనది. అధికారుల పద్ధతిలో మార్పు రాకుంటే అందోళన కార్యక్రమం చేయాలని నిర్ణయించడం జరిగింది.

5) తేది. 23-05-2026న హైదరాబాద్‌లోని సర్కిల్ యూనియన్ ఆఫీసులో సర్కిల్ అత్యవసర కార్యవర్గ

సమావేశము కా॥బి. సునిత గారి అధ్యక్షతన నిర్వహించనైనది. ముందుగా సర్కిల్ అధ్యక్షులు అయిన కా॥బి. సునిత గారు ఎన్.ఎఫ్.టి.ఇ. జండాను ఎగురవేసి ఆ తరువాత కా॥ ఒ.పి. గుప్తా గారికి గణనివాళులు అర్పించి సమావేశాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని 10 జిల్లాలలో 8 జిల్లాల నుండి జిల్లా కార్యదర్శులు మరియు చురుకైన కార్యకర్తలు హాజరైనారు. ముఖ్యంగా నల్గొండ, కరీంనగర్ జిల్లాల నుండి ఎవ్వరూ రాలేదు. సర్కిల్ కార్యవర్గ సభ్యులు ఎక్కువ మంది హాజరైనారు. వారితో పాటు ఆల్ ఇండియా ఇన్వైటీ కా॥ సంజయ్ గారు కూడా పాల్గొన్నారు. మొదట సర్కిల్ కార్యదర్శి గారు సర్కిల్ లోని పరిస్థితులు మరియు ఆల్ ఇండియాలోని సమస్యల గూర్చి పూర్తి వివరాలతో వివరించారు. 3వ వేజ్ రివిజన్ రాని కారణంగా కార్మికులలో చాలా నిరుత్సాహంగా వున్నదని తెలియజేశారు. ఆల్ ఇండియా యూనియన్లు శక్తికి మించి ప్రయత్నించినా ఫలితం రావడం లేదు. **అందుకే పార్లమెంట్ సమావేశాలప్పుడు పెద్ద ఎత్తున డి.ఒ.టి. ఛలో ఢిల్లీ ప్రోగ్రామ్‌ను సఫలీకృతం చేయాలని పిలుపునిచ్చారు.** దీనికి సంబంధించిన వివరాలు తరువాత తెలియజేస్తాను. జిల్లా కార్యదర్శులందరు మరియు చురుకైన కార్యకర్తలు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు కూడా ఏజెండాలోని విషయాల గురించి సవివరంగా చర్చించినారు. ఏది ఏమైనా ట్రాన్స్‌ఫర్లపై అందరు తమ నిరుత్సాహాన్ని వెలిబుచ్చారు. ఈ సమావేశంలో కా॥ పోతరాజు, ఎ.టి.టి. గారు రూ. 1000/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళం ఇచ్చారు. అదే విధంగా కా॥ టి. దుర్గారావు జిల్లా కార్యదర్శి ఖమ్మం మరియు ఎ.సి.ఎస్. గారు సర్కిల్ యూనియన్‌కు రూ. 2000/-ల డొనేషన్ ఇస్తూ సర్కిల్ యూనియన్‌కు ఒక కొత్తమైక్ సెట్‌ను కూడా బహుకరిస్తామని తెలియజేశారు. వీరికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేస్తున్నది. సభ్యులు లేవనెత్తిన సమస్యలపై సర్కిల్ కార్యదర్శి జవాబులిచ్చినారు. భోజన విరామం తర్వాత సర్కిల్ కార్యదర్శి గారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది. సమావేశం జరగడానికి సహకరించిన వారందరికీ సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

6) మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌పై ఇంకా ఏ నిర్ణయం జరగలేదు. లేబర్ కమీషనర్ అభిప్రాయం గురించి బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ వేచి చూస్తుందని తెలుస్తున్నది.

**విప్లవాభివందనములతో....**

భవదీయుడు,

ఎ. రాజమౌళి

**(కా॥ ఎ. రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ